


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 12-11-2023 సంపుటి : 06 సంచిక : 69 పేజీలు : 8 వెల : రూ 3-00

# హైదరాబాద్ కు ప్రధాన మోడీ..



హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల పోరు ఊపందుకోవడంతో కమలం పార్టీ అగ్రనేతలు ప్రచారానికి నడుం బిగించారు. అందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఈ నెల 7న ఎల్బీ స్టేడియంలో బీజేపీ నిర్వహించిన బీసీ జనగర్జన సభకు హాజరైన మోడీ.. నేడు(శనివారం)మరోసారి రాష్ట్రానికి రానున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ఈ సభ కోసం రాష్ట్ర పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈరోజు సాయంత్రం 4.45 గంటలకు ప్రధాని మోడీ ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి నుంచి నేరుగా బహిరంగ సభకు వెళ్లి.. 5.40 వరకు బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి తిరిగి ఢిల్లీకి బయల్దేరనున్నారు.

# ప్రజలందరికీ సీఎం వైఎస్ జగన్ దీపావళి శుభాకాంక్షలు



తాడేపల్లి : దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.' దీపావళి అంటేనే కాంతి–వెలుగు. చీకటిపై వెలుగు..చెడుపై మంచి.. అజ్ఞానంపై జ్ఞానం..దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ.దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా' అని సీఎం జగన్ ఆకాంక్షించారు.




# రైలు ప్రయాణికులకు అలర్ట్..

## ఆ కొన్ని రైళ్లు రద్దు , కొన్ని రైళ్లు దారి మళ్లింపు.



రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో రైలు పట్టాల మరమ్మతుల నిమిత్తం పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్నిటిని దారి మళ్లించారు.మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు సాంకేతిక పనుల కారణంగా ఈనెల 13నుంచి పలు రైళ్లను రద్దు చేసారు. ఈనెల 13 నుంచి 17 వరకూ బిట్రగుంట–చెన్నై సెంట్రల్ ట్రైన్‌ను రద్దుచేశారు. అలాగే విజయవాడ–విశాఖపట్నం, విశాఖపట్నం నుంచి విజయవాడ రైలును 13,14,15,17,18 తేదీల్లో రద్దు చేశారు. ఇక ఈ నెల 13 నుంచి 19 వరకూ కాకినాడ పోర్టు–విశాఖపట్నం, రాజమండ్రి –విశాఖపట్నం, మచిలీపట్నం –విశాఖపట్నం, గుంటూరు–రాయగడ, గుంటూరు–విశాఖపట్నం, విజయవాడ –తెనాలి, విజయవాడ–ఒంగోలు, విజయవాడ–గూడూరు రైళ్లను రద్దు చేశారు. నవంబరు 14 నుంచి 20వ తేదీవరకు విశాఖపట్నం ? మచిలీపట్నం, రాయగడ ? గుంటూరు, గూడూరు ? విజయవాడ రైళ్లను రద్దు చేశారు. ఈనెల 19 వరకూ రామవరప్పాడు మీదుగా వెళ్లే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.

# చంద్రమోహన్ మృతి పట్ల సీఎం జగన్‌గ్భ్రాంతి



అమరావతి: సినీ నటుడు చంద్రమోహన్ మృతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం తన ప్రగాఢ సానుభూతి తెలిపారు."ప్రముఖ నటుడు చంద్రమోహన్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూయడం బాధాకరం. తొలి సినిమాకే నంది అవార్డును గెలుచుకున్న ఆయన తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. చంద్రమోహన్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.ప్రముఖ నటుడు చంద్రమోహన్ (78) కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. తరచూ డయాలసిస్ చేయించుకుంటున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం (నవంబర్ 11న) తుది శ్వాస విడిచారు. హైదరాబాద్‌లో సోమవారం అంత్యక్రియలు జరగనున్నాయి.చంద్రశేఖర్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖరరావు. కృష్ణాజిల్లా పమిడిముక్కలలో 1945 మే 23న జన్మించారు. మేడూరు, బాపట్లలో చదువుకున్నారు. ఈయన దివంగత దర్శకుడు కె.విశ్వనాథ్‌కి దగ్గరి బంధువు. చంద్ర మోహన్ భార్య పేరు జలంధర్. ఈమె రచయిత్రి. వీరికి మధుర మీనాక్షి, మాధవి అని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మధుర మీనాక్షి సైకాలజిస్ట్‌గా అమెరికాలో స్థిరడ్డారు. రెండో కుమార్తె మాధవి చెన్నైలో వైద్యవృత్తిలో సేవలందిస్తున్నారు.

# ఇంకెంతమంది బలికావాలి జగన్?!



అమరావతి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి )పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ అసమర్థపాలనకు ఇంకెంతమంది బలికావాలన్నారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వేలకోట్ల ఆర్టీసీ (ఖీఅ) ఆస్తులపై ఉన్న శ్రద్ధ కొత్త బస్సుల కొనుగోలు, నిర్వహణపై లేదని ఎద్దేవా చేశారు. విజయవాడ ఆర్టీసీ బస్టాండులో బస్సు ప్లాట్ ఫాంపైకి దూసుకెళ్లి ముగ్గురు అమాయకులు బలైన దుర్ఘటన మరువకముందే.. తాజాగా భీమవరం సమీపంలోని వీరవాసరంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కాజా శ్రీనివాసరావు (52) అనే ధాన్యం వ్యాపారిని ఢీ కొనడంతో మృతి చెందాడన్నారు. ప్రమాదానికి గురైన బస్సు బ్రేకుల్లో సమస్య ఉన్నట్లు డ్రైవర్లు ముందుగా చెప్పినా... స్పేర్ పార్టులకు డబ్బుల్లేవని మరమ్మ తులతో నరిపెట్టిన దివాలాకోరు ప్రభుత్వమని దుయ్యబట్టారు. మెయింటినెన్స్ లోపం కారణంగా ప్రమాదం సంభవించినట్లు స్పష్టమవుతున్నందున ఇది ఖచ్చితంగా సర్కారీ హత్యేనన్నారు. మృతుడి కుటుంబానికి సరైన పరిహారం అందజేసి, ఇకనైనా దున్నపోతు ప్రభుత్వం కళ్లుతెరచి ఆర్టీసీ గ్యారేజీల్లో మెయింటినెన్స్‌కు నిధులు విడుదల చేయాల్సిందిగా కోరుతున్నానని నారా లోకేష్ అన్నారు.

# 'శాంతల'చిత్రానికి నేషనల్ అవార్డు రావాలి: వెంకయ్య నాయుడు




నాట్య కళ, మహిళా సాధికారికత ఇతివృత్తంగా చారిత్రక నేపథ్యంలో తెరకెక్కించిన 'శాంతల'చిత్రం చూసి భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయాను. ఇదొక గొప్ప కళాత్మక చిత్రం.కచ్చి తంగా ఈ చిత్రానికి జాతీయ అవార్డు రావాలి' అని అన్నారు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. 'ఫ్యామిలీ మాన్' ఫేమ్ అశ్లేష ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శాంతల'. ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై ఇర్రింకి సురేశ్ నిర్మించిన ఈ చిత్రానికి త్రివిక్రమ్ శేషు దర్శకత్వం వహించారు. నిహాల్ హీరోగా నటించారు. నవంబర్ 24న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో ఈ చిత్రం ప్రివ్యూని హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో వేశారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సినిమా అద్భుతంగా ఉందని కొనియాడు. కొత్త నటీనటులైనప్పటికీ చక్కగా నటించారు.నిర్మాణపరంగా, సాంకేతికంగా ఎంతో ఉన్నతంగా ఉంది. కెమెరా పనితనం,నేపథ్య సంగీతం, నృత్యాలు, కూర్పు అద్భుతంగా ఉన్నాయి. ఇంతటి మంచి అభిరుచితో సినిమా నిర్మించిన ప్రముఖ నిర్మాత కె ఎస్ రామారావు, దర్శకుడు శేషును అభినందిస్తున్నాను. ఈ చిత్రం ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను'అని వెంకయ్య నాయుడు అన్నారు. నవంబర్ 24 న తెలుగు, హిందీ, కన్నడ, తమిళం, మరాఠీ మరియు మలయాళం భాషల్లో ఈ చిత్రం రిలీజ్ అవుతోంది.

# టాలీవుడ్ లో తీవ్ర విషాదం

## నటుడు చంద్రమోహన్ కన్ను మూత

హైదరాబాద్ ,టాలీవుడ్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు చంద్రమోహన్ (80) కన్నుమూశారు. గుండె సంబంధిత సమస్యలతో కొద్దిరోజులుగా బాధపడుతున్న ఆయన అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల గ్రామంలో 1943 మే 23న జన్మించిన ఆయన.. 1966లో రంగులరాట్నం సినిమాతో తెరంగేట్రం చేశారు. మొత్తం 932 సినిమాల్లో వివిధ పాత్రల్లో నటించారు. చంద్రమోహన్ తో మొదటి చిత్రం చేసిన తారలు స్టార్లు అవుతారని అందరూ అంటుంటారు. జయసుధ, జయప్రద మొదలు సుహాసిని వరకు అందరూ తొలినాళ్లలో ఆయన పక్కన నటించారు.చినవారే. ఎన్నో విలక్షణమైన పాత్రలతో తెలుగు ప్రజల మనసులో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్నారు. సోమవారం హైదరాబాద్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రమోహన్ కు భార్య జలంధర, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు




# కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు


హైదరాబాద్: పండుగలు, ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకుని ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ క్రమంలో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసి అధికారులు వెల్లడించారు. వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర శివాలయాలకు ఈ బస్సులను నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రతి ఆదివారం, కార్తీక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి ఈ బస్సులు బయలు దేరుతాయని అధికారులు చెప్పారు. మళ్లీ దర్శనం అనంతరం సోమవారం రాత్రికి



# రైలు ప్రయాణికులకు అలర్ట్..

## ఆ కొన్ని రైళ్లు రద్దు , కొన్ని రైళ్లు దారి మళ్లింపు.

రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో రైలు పట్టాల మరమ్మతుల నిమిత్తం పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్నిటిని దారి మళ్లించారు.మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు సాంకేతిక పనుల కారణంగా ఈనెల 13నుంచి పలు రైళ్లను రద్దు చేసారు. ఈనెల 13 నుంచి 17 వరకూ బిట్రగుంట–చెన్నై సెంట్రల్ ట్రైన్‌ను రద్దుచేశారు. అలాగే విజయవాడ–విశాఖపట్నం, విశాఖపట్నం నుంచి విజయవాడ రైలును 13,14,15,17,18 తేదీల్లో రద్దు చేశారు. ఇక ఈ నెల 13 నుంచి 19 వరకూ కాకినాడ పోర్టు–విశాఖపట్నం, రాజమండ్రి –విశాఖపట్నం, మచిలీపట్నం –విశాఖపట్నం, గుంటూరు–రాయగడ, గుంటూరు –విశాఖపట్నం, విజయవాడ –తెనాలి, విజయవాడ–ఒంగోలు, విజయవాడ–గూడూరు రైళ్లను రద్దు చేశారు. నవంబరు 14 నుంచి 20వ తేదీవరకు విశాఖపట్నం ?



మచిలీపట్నం, రాయగడ ? గుంటూరు, గూడూరు ? విజయవాడ రైళ్లను రద్దు చేశారు. ఈనెల 19 వరకూ రామవరప్పాడు మీదుగా వెళ్లే పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు.

# సంపాదకీయం

ఆదివారం 12-11-2023

## దారి తప్పుతున్న టెక్నాలజీ

టెక్నాలజీ దారి తప్పుతోంది. ఏఐ ఉపయోగించుకొని ఫేక్ వీడియోలు చేస్తూ పరువులు తీస్తున్నారు.. పెరిగిన ఏఐ సాంకేతిక వినియోగంతో ఈజీగా మారి, ఇంటర్నెట్‌ను ముంచెత్తుతున్న ఈ డీప్ ఫేక్‌లపై మళ్ళీ చర్చ రేగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యత, గౌరవం మొదలు జాతీయ భద్రత దాకా అన్నిటికీ ముప్పుగా మారుతున్న ఈ సాంకేతికతకు ప్రభుత్వం ముకుతాడు వేయాల్సిన అవసరాన్ని తెరపైకి తెచ్చింది. లిఫ్టులో అడుగిడుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సరైన ఓ బ్రిటిష్ ఇండియన్ మహిళ వీడియోను తీసుకొని, ఆమె ముఖం బదులు ప్రముఖ సినీ నటి రష్మికా మందన్న ముఖాన్ని తగిలించిన డీప్ ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, వివాదం రేపింది. అది మరిచిపోక ముందే నటి కత్రినా కైఫ్ పైనా ఇలాగే మరో నకిలీ వీడియో బయటకొచ్చింది రకరకాల సాంకేతిక విధానాల ద్వారా బొమ్మలు, వీడియోలు, ఆడియోల్లో ఒక మనిషి స్థానంలో మరో మనిషి రూపాన్నీ, గొంతునూ అచ్చు గుద్దినట్టు ప్రతిసృష్టించి, డిజిటల్‌గా తిమ్మినిబమ్మిని చేయడమనే 'డీప్ ఫేక్' ఇప్పుడు ప్రపంచమంతటినీ పట్టిపీడిస్తున్న చీడ. నిజానికి, ఫోటో?షాపింగ్ ద్వారా బొమ్మలు మార్చే పద్ధతి చాలా కాలంగా ఉన్నదే. కానీ, శక్తిమంతమైన మెషిన్ లెర్నింగ్,కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఇట్టే బురిడీ కొట్టించేలా వీడియోలు, ఆడియోలు చేయడం డీప్ ఫేక్‌ను పదునైన అస్త్రంగా మార్చేశాయి. అసలు ఏదో, నకిలీ ఏదో కనిపెట్టేందుకు పలు పద్ధతులు లేకపోలేదు. అయితే, అసలు సంగతి వివరించేలోగా సోషల్ మీడియా పుణ్యమా అని నకిలీ సమాచారం క్షణాల్లో లోకాన్ని చుట్టేస్తోంది. చివరకు నాసిరకం డీప్‌ఫేక్‌లు సైతం జనం మనసులో అనుమానాలు రేపి, అసలు సిసలు సమాచారాన్ని వెనక్కి నెట్టేస్తున్నాయి. వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. పోనుపోనూ సాంకేతికత పదును తేరి, అందరికీ అందుబాటులోకి వస్తే, డీప్‌ఫేక్‌లు నైసు తేలతాయి. అప్పుడిక అసలు, నకిలీలలో తేడాలు పసిగట్టడం ఇంకా కష్టం. కంపెనీలు, రాజకీయ పార్టీలు, నేతలు తమకంటూ సొంత ఇమేజ్ సృష్టించుకోవడానికీ, పెంచుకోవడానికీ, చివరకు ప్రత్యర్థులపై బురదచల్లడానికి ఫేక్ న్యూస్‌ను ఆసరాగా చేసుకుంటున్న తీరు చూస్తున్నాం. ఫలితంగా, అవి జనం మానసిక స్థితిపై ముద్ర వేసి, వారు తీసుకొనే నిర్ణయాలను ప్రభావితం చేయడమూ జరుగుతోంది. సమాచారం కోసం ఆన్‌లైన్‌పై అధికంగా ఆధారపడడం, సామాన్యుల్లో సైతం ఇంటర్నెట్ వినియోగం పెరిగాక వచ్చిన కొత్త తలనొప్పులివి. బాట్లు, ట్రోల్స్, ప్రభావం చూపే ప్రచారాలు... ఇలా పేర్లు ఏమైనా, అన్నిటి పనీ ఒకటే! ఆన్‌లైన్‌లో తమకు కావాల్సినట్టు కథనాలు వండివార్చడమే! మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్స్ వగైరా ఆధునిక సాంకేతికతల పుణ్యమా అని త్వరలోనే పూర్తిగా ఏఐ సృష్టించిన వార్తా కథనాలు, పాడ్ కాస్టులు, డీప్ ఫేక్ చిత్రాలు, వీడియోలతో కూడిన డిజిటల్ ప్రపంచాన్ని మనం పంచుకోవాల్సిన పరిస్థితి. మనం ఊహించలేనంత స్థాయిలో, వేగంతో ఇవన్నీ డిజిటల్ ప్రపంచాన్ని ముంచెత్తనున్నాయి. ఓ అధ్యయనం ప్రకారం 2018 నాటికి కనిపెట్టిన డీప్‌ఫేక్‌లు 10 వేల లోపే! ఇవాళ ఆన్‌లైన్‌లో వాటి సంఖ్య లక్షల్లోకి చేరింది. పైగా, డీప్‌ఫేక్ వీడియోల్లో 98 శాతం ఆడవారిపై చేసినవే. బాధిత ప్రపంచ దేశాల్లో 6వ స్థానం మనదే! ఆ మాటకొస్తే, 2020లోనే అజ్ఞాత సేవగా సాగిన 'డీప్ న్యూడ్' గురించి పరిశోధకులు బయటపెట్టారు. ఒక వ్యక్తి ఫోటోలను అంగీకారంతో సంబంధం లేకుండా, క్రమం తప్పక అందించడం ద్వారా నకిలీ నగ్నచిత్రాలను సృష్టించే ఆ సర్వీస్‌పై రచ్చ రేగింది. పలు పాశ్చాత్య దేశాల్లో అరెస్టులు, దర్యాప్తులు, చట్టాల్లో మార్పులు జరిగాయి. కాలంతో పాటు సాంకేతికత మారి, జనజీవి తంపై దాడి చేస్తున్న సమయంలో మన ప్రభుత్వాలు అవసరమైన కట్టుదిట్టాలు, చట్టాలు చేయకపోవడం సమస్య. ఫిర్యాదు చేసిన 24 గంటల్లో సోషల్ మీడియా సంస్థలు సదరు మార్ఫింగ్ కంటెంట్‌ను తొలగించాలన్న రూలు ఇప్పటికే ఉంది. కానీ, డీప్ ఫేక్‌లను ముందే అరికట్టే చర్యలు అవసరం. అమెరికా లాంటి చోట్ల అరకొర చట్టాలతోనైనా ఆపే ప్రయత్నం జరుగుతోంది.

# చలో విజయవాడ జయప్రదం చేయండి.. సిపిఎం




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 11 కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల15 "ప్రజారక్షణ బేరి"చలో విజయవాడ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి:- సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ పిలుపునిచ్చారుకేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ "ప్రజా రక్షణ బేరి" బస్సు యాత్ర ముగింపు సందర్భంగా సిపిఎం విడుదల చేసిన""ప్రజాప్రణాళిక"" అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15 తేదీన జరిగే చలో విజయవాడ భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి శివరాం, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం,సీఐటీయు మండల అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి రామాంజనేయులు, భాస్కర్ రెడ్డి, నాగమద్దయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి, సుధాకర్ లు గోడ పత్రికలు విడుదల చేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ సిఐటియు పట్టణ కార్యదర్శి శివరాం,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మన అందరిని కలవర పరుస్తున్నాయి,ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసే కన్నా మన బతుకులను రాష్ట్ర భవిష్యత్తును సరైన మార్గాన నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించవలసిన సమయం వచ్చింది,ఈ ఉద్యమంలో సిపిఎం పార్టీ మీతో పాటు ఉంటుంది,రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తుంది, కేంద్రంలో బిజెపి నాయకులు ప్రత్యేక హోదా,పోలవరం జాతీయ ప్రాజెక్టు,కడప ఉక్కు ఫ్యాక్టరీ ,రాయపట్నం మేజర్ పోర్టు,రాజధాని నిర్మాణం, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ,కేంద్ర విద్యా సంస్థలు ఏర్పాటు, రైల్వే జోన్ లాంటివి విభజన సమయంలో హామీలు ఇచ్చారు,ఏ ఒక్కటి అమలు కాలేదు,రాష్ట్రాన్ని నిలువున ముంచింది బిజెపి పార్టీ అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును తెగ నమ్మడానికి తయారైంది ,బిజెపి పాలనలో మొత్తం దేశమే అస్తవ్యస్తంగా తయారయింది,బిజెపి అధికారం ఉన్న రాష్ట్రాలలో మైనార్టీలకు భద్రత లేకుండా పోయింది,కోట్లాదిమంది కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను తెచ్చింది,దేశ వ్యవసాయానికి ప్రజల ఆహార భద్రతకు ముప్పు తెచ్చే నల్ల వ్యవసాయ చట్టాలను తెచ్చింది,అదేవిధంగా పోర్టులని ఆదానికి అప్పజెప్పడం చాలా సిగ్గుచేటు,ఇంతలా దేశాన్ని నాశనం చేసే బిజెపి పార్టీని రాష్ట్ర అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా జనసేన,టిడిపి పార్టీ లాంటివి బిజెపిని సపోర్టు చేయడం చాలా సిగ్గుచేటు అని వారు అన్నారు,రాష్ట్రానికి ఇంతలా ద్రోహం చేసి విభజన హామీలను కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్నా బిజెపి పార్టీని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్లెత్తు మాట కూడా అనకపోవడం చాలా బాధాకరమని వారన్నారు. రాజధాని నిర్మాణం ఇంతవరకు పూర్తి కాలేదు,వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నాడు,కానీ అధికారం యావత్తు సీఎం వద్దనే తిరుగుతున్నాయి,కేంద్రం చెప్పినట్లు తలాడిస్తూ రాష్ట్ర ప్రజల పైన మోయలేని భారాలను వడ్డిస్తున్నారు, విద్యుత్ చార్జీలు మోయలేని భారంగా చార్జీలు పెంచుతున్నారు,స్మార్ట్ మీటర్ల పేరా మోటార్లకు మీటర్ల పేరుతో ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను దాకా అన్ని వడ్డింపులతో ప్రజలపై భారాలు మోపుతున్నారు,వైసీపీ ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి సామాన్యులు బలైపోతున్నారు,లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి జిపిఎస్ పేరుతో మోసం చేసింది.ఈ జగన్ ప్రభుత్వం అంగన్వాడీలకు,ఆశలకు కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలన్నీ గాలికి ఎగిరిపోయాయి,ప్రజలతో కష్టాల గురించి చెప్పుకోవాలంటే వినడానికి మన సీఎం జగన్మోహన్ రెడ్డికి ఒక్కరోజు కూడా తీరికలేదు, ఎంతసేపు నవరత్నాల గురించి తప్ప పెరిగే ధరలు,నిరుద్యోగము గిట్టుబాటు లేని వ్యవసాయం వ్యవసాయం రక్షణ కరువైంది చేతివృత్తులు,కౌలు రైతులు ఈ ప్రభుత్వానికి కనబడడం లేదు, ఈ విధంగా ప్రజల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను రాష్ట్రాన్ని పూర్తిగా గాలికి వదిలేసాయి,అందుకే సిపిఎం పార్టీ ఈనెల 15 తేదీన చలో విజయవాడ ప్రజారక్షణ బేరి మోగిస్తుంది,ఈ యొక్క ప్రజారక్షణ బేరి సభకు ప్రజలందరూ హాజరుకావాలని కోరుతున్నాము

# భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి

135వ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మైనారిటీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో 11-11-2023న ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమము జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని శ్రీమతి సయ్యద్ సబీహాపర్వీన్ వారి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి గౌరవనీయులు కర్నూలు నగర మేయర్ గారు శ్రీ బి వై రామయ్య గారు మెంబర్ అఫ్ పార్లమెంట్ శ్రీ సంజీవ్ కుమార్ గారు సెకండ్ బెటాలియన్ డి.ఎస్.పి శ్రీ మహబూబ్ బాషా గారు డిఆర్వో శ్రీ మధుసూదన్ గారు ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం ఎన్జీవో మెంబర్లు శ్రీ సయ్యద్ మహమ్మద్ పీర్ యాకోబ్ భాష పాస్టర్ రవిబాబు గారు ఆల్మేవ జిల్లా ప్రెసిడెంట్ శ్రీ రియాజ్ భాషా గారు ఏపీ ఆల్ మెవ ప్రెసిడెంట్ అబ్దుల్ హమీద్ గారు కార్పొరేటర్లు శ్రీ శ్వేతా రెడ్డి గారు సుదర్శన్ రెడ్డి గారు ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ శారదా కాశిరెడ్డి గారు మత పెద్దలు, అబ్దుల్లా హాఫీజ్, క్రిస్టియన్ మైనారిటీ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు జ్యోతి ప్రజలను చేసి






భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి ఉన్నారు ఈ కార్యక్రమం నందు శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జీవిత చరిత్రపై జరిగినటువంటి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం ఇచ్చి ఉన్నారు. శ్రీమతి సయ్యద్ సబిహ పర్వీన్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వారు మాట్లాడుతూ తమ శాఖలో జరిగిన మైనారిటీలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నుంచి మంజూరైన పనుల వివరాలను తెలియజేసి ఉన్నారు. మైనారిటీ ప్రజలందరూ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అభివృద్ధి కావాలని తెలిపియున్నారు. శ్రీయుత గౌరవనీయులు నగరం నియర్ గారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు విశిష్టతని తెలియజేస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని వారి ఆలోచన విధానాన్ని అనుసరించాలని కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీ పెద్దలను ఉద్యోగులను ఎన్జీవో కార్యవర్గ సభ్యులను 15. ప్రోగ్రామ్ సభ్యులను దుశాలలతో సత్కరించి ఉన్నారు

# దీపావళి విశిష్టత ఏంటి?

## దీపాలను ఎందుకు వెలిగిస్తారంటే...





హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారు. ఈ సందర్భంగా దీపావళి విశిష్టతలేంటి.. ఈ పండుగను ఎందుకు జరుపుకుంటారంటే...

**దీపావళి విశిష్టత ఏంటి?** ఈ పండుగ వేళ దీపాలను ఎందుకు వెలిగిస్తారంటే...దీపావళి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. ఇంట్లోని ప్రతికూల శక్తులను తొలగించి.. నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ. హిందువులతో పాటు జైనులు, బౌద్ధులు, సిక్కులు, ఇతర మతస్తులు ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినమే దీపావళి ఆశ్వయుజ బహుళ అమవాస్య రోజు ఈ పండుగను జరుపుకోనున్నారు. ఈ ఏడాది నవంబరు 12, 13 ఆది, సోమవారాల్లో జరుపుకోనున్నారు.

**దీపాలను వెలిగించి.. :** రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది. పురాణ కథనం ప్రకారం.. భూదేవి, వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు.. శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ అనందంగా పండుగ చేసుకున్నారు. చతుర్దశి నాడు నరకుడి మరణించగా, ఆ తర్వాత రోజు దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అన్ని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు.. కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం"తో ముగుస్తుంది.

**ధంతేరాస్ లేదా ధన త్రయోదశి.. :** ఆశ్వయుజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, పాత సామాన్లను శుభ్రం చేస్తారు. కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. అందుకే ధనలక్ష్మి, కుబేరులను భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. బంగారం, వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసి శుభం జరుగుతుందంటారు. అమృతం కోసం దేవతలు క్షీరసాగరాన్ని మధించినప్పుడు ధన త్రయోదశి రోజునే లక్ష్మి దేవి ఉద్భవించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది. ఏ వస్తువు ఇంటికి తెచ్చినా అది అమృతభాండం అవుతుందని చాలా మంది నమ్ముతారు.

**ధన్వంతరి జయంతి..:** ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి జయంతి కూడా ఈ రోజే. ఆరోగ్యమే మహాభాగ్యం.. అలాంటి మహాభాగ్యానికి అవసరమైన ఔషధకర్త ధన్వంతరి. ఆయన కూడా క్షీరసాగర మథనంలో లక్ష్మి దేవి, కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం లాంటి దివ్యశక్తులతోపాటు ధన్వంతరి ఆవిర్భవించాడు. ఒక చేతిలో అమృత భాండం, మరొక చేతిలో ఆయుర్వేద గ్రంథంతో పాల సముద్రం నుంచి తరలివచ్చాడు. అందుకే ఆరోగ్యం కోసం, అనారోగ్యాల నుంచి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు. ధన్వంతరి కూడా శ్రీమన్నారాయణుని అంశ అని.. ఆయనను పూజిస్తే లక్ష్మీదేవి సంతోషించి అనుగ్రహిస్తుందని అంటారు. అందుకే ఆయుర్వేద వైద్యులు చికిత్స ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారు. ధన త్రయోదశి ఆరోగ్యాన్ని, మహాభాగ్యాన్ని కూడా ఇస్తుంది.

**దీపావళి అమావాస్య..:** ఆశ్వయుజ అమావాస్య రోజునే దీపావళి పండగ. ఈ సమయంలో ఇంటిని శుభ్రం చేసి, రకరకాల పిండి వంటలు తయారు చేస్తారు. సంధ్యా సమయంలో గోగు కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ... 'దిబ్బి దిబ్బి దీపావళి, మళ్ళీ వచ్చే నాగులచవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ! అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం.తర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. గుమ్మం, తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. ప్రదోష సమయంలోనే లక్ష్మి దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి రోజున లక్ష్మీపూజతో తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం.

## అనంతపురం టూ గుంటూరు

### తగ్గుతున్న దూరం

గుంటూరు, నవంబర్ 11, రాయలసీ మలో కర్ణాటక సరిహద్దులకు ఆనుకుని ఉండే ఉమ్మడి అనంతపురం జిల్లాలో రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అనంతపురం నుంచి అటు విజయవాడ, ఇటు గుంటూరులను అనుసంధానించేలా రూపొందించిన రోడ్ల నిర్మాణ ప్రాజెక్టులు వేగం పుంజుకొన్నాయి. బెంగళూరు నుంచి విజయవాడకు అనుసంధానించేలా చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ఇదివరకే మొదలయ్యాయి. గోరంట్ల-కదిరి-పులివెందుల, యర్రగుంట్ల, కమలాపురం, మైదుకూరు, పోరుమామిళ్ల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం సాగుతుంది. నెల్లూరు జిల్లాలోని సీతారాంపురం, ప్రకాశం జిల్లా కంభం, పామూరు, కనిగిరి, అద్దంకి మీదుగా ముప్పవరం వరకు రోడ్డు కనెక్టివిటీ ఉంటుంది. ముప్పవరం అక్కడి జాతీయ రహదారితో దీన్ని కనెక్ట్ చేస్తారు. నాలుగు ప్యాకేజీలుగా దీన్ని నిర్మించే అవకాశాలు ఉన్నాయి. అటు అనంతపురం గుంటూరు మధ్య 9,000 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపట్టిన నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ హైవేకు కేంద్రం ఇదివరకే 544డీ నంబర్‌ను కేటాయించింది. ఈ రోడ్డు పొడవు 418 కిలోమీటర్లు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం 32,000 కోట్ల అంచనా వ్యయంతో అనంతపురం నుంచి అమరావతికి ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్ వేను ప్రతిపాదించింది గానీ అది పట్టాలెక్కలేదు. భూసేకరణ చేయాల్సి రావడం, దీన్ని భరించడానికి అటు కేంద్రం గానీ, చంద్రబాబు ప్రభుత్వం గానీ ఆసక్తి చూపలేదు. నంద్యాల దాటిన తరువాత ఈ రహదారి నల్లమల్ల పులుల అభయారణ్యం నుంచి వెళ్లేలా చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపాదనలు చేయడం వల్ల పర్యావరణ అనుమతులు లభించలేదు. ఈ జాతీయ రహదారి కోసం అటవీ భూములను కేటాయించడానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిరాకరించింది. 2019లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురం – అమరావతి ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టును పునఃసమీక్షించింది. కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ పొందటం కష్ట సాధ్యమని గుర్తించింది. స్కూల్ లో మీటింగ్ కు వెళ్లిన భార్య, అపార్ట్ మెంట్ లో బ్యాంక్ జనరల్ మేనేజర్ ?, సీసీటీవీల్లో! ప్రత్యామ్నాయంగా అనంతపురం –గుంటూరు మధ్య నాలుగు లేన్ల జాతీయ రహదారి నిర్మాణప్రతిపాదనలు రూపొం దించింది. ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయి

### ప్రేమ పెళ్లిళ్లకు అడ్డు చెప్పే అధికారం పేరెంట్స్ కు లేదు

ఢిల్లీ హైకోర్టు మేజర్లు తమకు ఇష్టమైన వ్యక్తులను పెళ్లి చేసుకుని హక్కును రాజ్యాంగం కల్పించిందని ఢిల్లీ హైకోర్టు తెలిపింది. దీన్ని ఏమాత్రం తక్కువ చేయరాదని స్పష్టం చేసింది.ప్రేమ పెళ్లిళ్లకు అడ్డు చెప్పే అధికారం కుటుంబ సభ్యులు పేరెంట్స్ కు లేదని తేల్చి చెప్పింది.తన కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్ పై విచారించిన కోర్టు సదరు జంటకు రక్షణ కల్పించాలని కోర్టు ఆదేశించింది. రాంబాబు.కురగంటి న్యాయవాది,ఎన్టీఆర్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్‌కమిటీసభ్యులు షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు.

# కావలి ఆర్టీసీ డ్రైవర్ కేసు

నెల్లూరు, నవంబర్ 11, సినిమాల్లో విలన్లు తెలుసుకదా ! చుట్టూ పది మంది రౌడీలు, వాళ్ల చేతిలో తుపాకులు, వారి కోసం ప్రత్యేకంగా డెన్ ఉంటుంది. అందే కాదు విలన్లు అక్కడే సెటిల్ మెంట్లు చేస్తారు. కాదంటే అంతే సంగతులు. సరిగ్గా అలాంటి సన్నివేశాన్ని తలపించేలా ఉంటుంది కావాలికి చెందిన ఓ చోటా డాన్ కథ. బంగారం, నోట్ల మార్పిడి, దాదాగిరి, సెటిల్‌మెంట్లు చేస్తూ దాడులకు పాల్పడుతున్న కావలికి చెందిన దేవరకొండ సుధీర్ ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు.కావలిలో ఆర్టీసీ డ్రైవర్ రాంసింగ్‌పై దాడి ఘటనతో కీలక నిందితుడు, తక్కువ ధరకే బంగారం, నోట్ల మార్పిడి తదితర నేరాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌లీడర్ దేవరకొండ సుధీర్ అలియాస్ అజయ్‌రెడ్డిని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రైవర్ రాంసింగ్‌పై దాడి కేసులో ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు, సుధీర్‌తో పాటు మరికొందరి కోసం గాలింపు చేపట్టిన సంగతి తెలిసిందే. పరారీలో ఉన్న వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సుధీర్ ఇంట్లో ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు గురువారం భారీ సంఖ్యలో కావలిలోని తుపాన్ నగర్‌లోని అతడి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. 4 వాకీటాకీలు, 2 కత్తులు, 4 ఎయిర్ పిస్తోళ్లు, 4 రౌండ్ల బుల్లెట్లు, 2 ఫోల్డింగ్ ఐరన్ స్టిక్‌లు, లీడింగ్ చైన్, 4 బేడీలు, రూ. 7 లక్షల నగదు, 2 జామర్లు, 5 ల్యాప్‌టాప్‌లు, పదుల సంఖ్యలో సెల్‌ఫోన్లు, మూడు ఖరీదైన కార్లు స్వాధీనం చేసుకున్నారు. డెన్‌లో ఉన్న వాకీటాకీలు, విలాసవంతమైన గదులు, చుట్టూ రౌడీలు, రూ.కోట్లలో లావాదేవీలు, మారణాయుధాలు, పిస్తోళ్లు, జామర్లు, అధునాతన పరికరాలు చూసి పోలీసులే అవాక్కయ్యారు. రద్దయిన నోట్లు, బంగారం కోసం నగదుతో వచ్చిన వారిని ఓ గదిలో కూర్చోబెట్టి మాట్లాడేవాడు. అంతలో అతడి గ్యాంగ్ సభ్యులే నకిలీ పోలీసుల అవతారమెత్తి దాడి చేసేవారు. నగదు సీజ్ చేసి, సుధీర్‌ను అరెస్టు చేసినట్లు నటించి తీసుకెళ్లిపోయేవారు. దాంతో బాధితులు బెదిరి పారిపోయేవారు. తర్వాత ఎవరైనా వచ్చి అడిగితే చంపేస్తామని బెదిరించేవాడు. సెల్ఫోన్లకు సిగ్నల్ రాకుండా ఉండేందుకు జామర్లు ఉపయోగించేవాడు. పక్కా ప్రణాళికతో మోసాలకు పాల్పడేవాడు. పెద్దనోట్ల రద్దు సమయంలో తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులో తన మనుషులను ఏర్పాటు చేసుకుని రూ. కోటికి రూ. 75 లక్షలు ఇస్తామని ప్రచారం చేసుకున్నాడు. ఆ మాటలు నమ్మి నగదు పట్టుకుని వచ్చిన వారికి చెప్పిన మాట ప్రకారం నగదు ఇచ్చేవాడు. నమ్మకం కుదిరి కొంత మంది మరో సారి భారీ మొత్తంలో నగదు పట్టుకువస్తే పోలీసుల దాడి పేరుతో మోసం చేసేవాడు. అలాగే కేజీ బంగారం రూ. 50 లక్షల వరకు ఉండగా, రూ. 35 లక్షలకు ఇస్తామని నమ్మించేవాడు. మొదటిసారి చెప్పిన విధంగానే ఇస్తాడు. తరువాత రూ.కోట్లలో నగదు వసూలు చేసి ఎగవేసేవాడు. ఎవరైనా అడిగితే బెదిరింపులకు దిగేవాడు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. నిందితుడిపై రాష్ట్రంలోని 10 పోలీస్ స్టేషన్‌లలో 25 కేసులున్నాయని, కావలి టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో సస్పెక్టెడ్ షీటు ఉందన్నారు. నిందితుడు అనుచరులతో గ్యాంగ్‌ను ఏర్పాటు చేసి ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో తక్కువ ధరకు బంగారం, నోట్ల మార్పిడి, నకిలీ పోలీసుల అవతారంలో ఇటీవల నిందితుడి మోసాలపై పలువురు ఫిర్యాదులు చేయగా.. వాటిపై కేసులు నమోదు చేస్తున్నట్టు చెప్పారు.

## పోలవరంపై 20న కీలక భేటీ

ఏలూరు, నవంబర్ 11,పోలవరం ప్రాజెక్టును గడువులోగా పూర్తిచేయడానికి ప్రస్తుత సీజన్ (2023–24)లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్), సవరించిన అంచనా వ్యయం (తొలిదశ పూర్తి) ఖరారే అజెండాగా ఈనెల 20న ఢిల్లీలో కేంద్రం కీలక సమావేశం నిర్వహిస్తోంది. కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా, జల్‌శక్తి శాఖ సలహాదారు శ్రీరాం వెదిరె, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సీఈవో శివ్‌నందన్‌కుమార్, సభ్య కార్యదర్శి రఘురాం, రాష్ట్ర జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి, పోలవరం సీఈ సుధాకర్‌బాబు పాల్గొంటారు.ప్రాజెక్టు పనుల పురోగతిని పీపీఏ సభ్య కార్యదర్శి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల సీపేజీకి అడ్డుకట్ట వేయడం, దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్తది నిర్మించాలా? పాతదానికే మరమ్మతు చేయాలా? వంటి అంశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. గడువులోగా ప్రాజెక్టును పూర్తిచేయడానికి వీలుగా ప్రస్తుత సీజన్‌లో చేపట్టాల్సిన పనులను, అందుకు కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయనున్నారు.పోలవరం ప్రాజెక్టు తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని రూ.31,625.38 కోట్లుగా సీడబ్ల్యూసీ ఖరారు చేసింది. ఇందులో ఇప్పటికే రూ.16,119.57 కోట్ల పనులు పూర్తయ్యాయి. మిగతా పనులకు రూ.15,505.81 కోట్లు ఇచ్చింది. సవరించిన అంచనా వ్యయాన్ని ఖరారు చేసేందుకు కేంద్ర ఆర్థికశాఖ రివైజ్డ్ కాస్ట్ కమిటీ (ఆర్‌సీసీ)ని నియమించింది. ఆ కమిటీ అడిగిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంపింది. ఈనెల 20న జరిగే సమావేశంలో తొలిదశ సవరించిన అంచనా వ్యయంపై చర్చించనున్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన పార్వేట మండప వ్యవహారం

తిరుపతి, నవంబర్ 11, పురాతన మండపాల పునర్నిర్మాణంపై టిటిడి తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నిస్తున్న బీజేపీ విమర్శలకు దిగడంతో టిటిడి సీరియస్‌గా రెస్పాండ్ అవుతుంది. దీంతో టిటిడి, బిజెపిల మధ్య విమర్శలు, సవాళ్లకు కారణమైంది. తిరుమలలోని పార్వేటి మండపం, అలిపిరి లోని పాదాల మండపం శిథిలా వస్థకు చేరు కోవడంతో మరమ్మతులకు వీలు లేక కూల్చివేసి పునర్నిర్మాణ పనులను టిటిడి చేపట్టింది. పురాతన మండపాల తొలగింపు భక్తుల మనో భావాలకు సంబంధించిందని ప్రశ్నిస్తున్న బిజెపి పురావస్తు శాఖ పర్యవేక్షణలో జరగాలని డిమాండ్ చేస్తుంది. బిజెపి వాదనను టిటిడి మరోసారి తప్పు బట్టింది.టిటిడికి చెందిన పురాతన మండపాలను ఒక్కోటి తొలగించాలని టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయం అమలులో వివాదాస్పదంగా మారుతుంది. తిరుమలలోని అతి పురాతన పార్వేటి మండపాన్ని గత జులై 4 న కూల్చి వేసిన టిటిడి.. ఇప్పుడు అలిపిరి పాదాల మండపం వద్ద ఉన్న 16 వ శతాబ్దం నాటి మండపం శిథిలావస్థకు చేరుకోవడంతో పునర్ నిర్మాణం చేపట్టబోతోంది. 4 నెలల క్రితం శతాబ్దాల చరిత్ర కలిగిన పార్వేటి మండపాన్ని కూల్చి వేసిన టిటిడి? తిరిగి అదే చోట కొత్తగా అత్యాధునాతన హంగులతో టీటీడీ మండపాన్ని నిర్మించింది. తిరుమల శ్రీవారి ఆలయానికి 2 కిలోమీటర్ల దూరంలో పాపవినాశనం రోడ్డులో ఉన్న పార్వేటి మండపం ఎంతో పురాతనమైన మండపం. కాగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ మండపం స్థానంలో కొత్తగా మండపాన్ని నిర్మించాలని నిర్ణయించిన టిటిడి ఈ మేరకు పాత మండపాన్ని తొలగించి, నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ మధ్యనే ఉత్సవాన్ని నిర్వహించింది. ఏటా శ్రీవారికి పార్వేటి మండపంలో స్నపన తిరుమంజనం కార్యక్రమంతో పాటు పార్వేటి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుండగా, పార్వేటి ఉత్సవంలో భాగంగా స్వామి వారు ఇక్కడ వేటకి వెళతారు. మరో వైపు కార్తీక మాసంలో కూడా పార్వేటి మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారికి స్నప్న తిరుమంజనం కార్యక్రమం నిర్వహించడంతో పాటు కార్తీక వనభోజన కార్యక్రమాన్ని కూడా టిటిడి నిర్వహిస్తుంది. కొన్ని వందల ఏళ్ళ నాటి నుంచి పార్వేటి మండపంలో కనుమ పండుగ నాడు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన మండపం కావడంతో కొంత శిథిలం కావడం, మండపం ఇరుకుగా ఉండటంతో స్నపన తిరుమంజనం నిర్వహించే సమయంలో అర్చకులకు ఇబ్బందిగా మారడాన్ని గుర్తించిన టిటిడి ఈ మేరకు పునర్ నిర్మాణ నిర్ణయం తీసుకుంది. పార్వేటి మండపాన్ని 2 నెలల వ్యవధిలోనే నిర్మించింది. పార్వేటి మండపం నిర్మాణం కోసం తమిళనాడులోని తిరుచినాపల్లి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన స్తంభాలను వినియోగించింది. కొన్ని స్థంభాలు పాత మండపం లోనివే ఉపయోగించారు.మరోవైపు శిథిలావస్థకు చేరుకున్న అలిపిరి పాదాల మండపం పునర్ నిర్మించాలని భావించిన టిటిడి ఈ మేరకు పనులు ప్రారంభించింది. 16 వ శతాబ్దం నాటి అలిపిరి పాదాల మండపం శిథిలావస్థకు చేరుకోవడంతో మరమ్మతులకు వీలులేక పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు టిటిడి ఇఓ ధర్మారెడ్డి పరిశీలించి ప్రకటించారు. ఇక, పురాతన మండపాల కూల్చి వేతను తప్పుపడుతున్న బిజెపి పురావస్తు శాఖ అనుమతి లేకుండా చారిత్రక కట్టడాలను కూల్చడాన్ని తప్పుపడుతోంది. ఈ మద్యన తిరుపతి వెళ్లి అలిపిరి పాదాల మండపాన్ని పరిశీలించి టిటిడి నిర్ణయాలను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి కూడా తప్పు పట్టారు. బిజెపి ఆరోపణలను సీరియస్ గా తీసుకున్న టిటిడి బిజెపి నేత భానుప్రకాష్ చర్చకు రావాలని సవాల్ విసిరింది.టిటిడి మండపాల పునర్నిర్మాణ వివాదంపై టిటిడి ఇఓ సవాల్ ను బిజెపి నేతలు స్వీకరించారు. ఈఓ ధర్మారెడ్డి కామెంట్స్ పై తిరుమలలో స్పందించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి ప్రాచీన, పురాతన కట్టడాలు భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టిటిడి పరిధిలో కొన్ని వందల ఏళ్ల నాటి ఆలయాలు ఉన్నాయని, రాజులు, చక్రవర్తులు నిర్మించిన ప్రాచీన కట్టడాలు కనుమరుగు అవుతున్నాయన్నారు. పురావస్తు శాఖ సలహాలు తీసుకొని కట్టడాల పునర్ నిర్మాణం చేయాలన్నారు. 100 ఏళ్లకు పైబడిన కట్టడాలు పురావస్తు శాఖ పరిధిలోకి వస్తాయని తిరుమల పార్వేట మండపం సందర్శనకు రావాలన్న ఈవో ధర్మారెడ్డి ఆహ్వానాన్ని స్వీకరించి అక్కడికి వెళ్లారు. దీంతో వివాదం మరింత ముదిరింది. మండపాల కూల్చివేత లో మరోసారి పునరాలోచనలో పడింది. ఎందుకు వివాదం అని పురావస్తు శాఖకు లేఖలు రాసింది. పురావస్తు శాఖ పరిధిలో టీటీడీ మండపాలు రానప్పటికీ కొందరు చేస్తున్న విమర్శల కారణంగా వారి సలహాలు కూడా తీసుకుని ముందుకెళ్లాలని టిటిడి యోచిస్తుం ది. త్వరలో ఏపీ నుంచి పురావస్తు శాఖ నిపుణుల బృందం తిరుమలకు రానుంది. మండపం తో పాటు అలిపిరి కాలిబాటలో ఉన్న మండపాలను సందర్శించి నివేదిక ఇవ్వనున్నారు. ఈ విషయంలో మరోసారి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విమర్శకులకు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు ఎవరు ఈ విషయంలో విమర్శలు చేయడం లేదని కేవలం ఒక వ్యక్తి మాత్రమే వాస్తవాలను ప్రజల్లోకి వెళ్ళనీకుండా.. లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని మంచి కార్యక్రమాలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కరువు మండలాల్లో మరో 50 రోజుల ఉపాధి హామీ

గుంటూరు, నవంబర్ 11, కరువు మండలాల్లో కూలీల కుటుంబాలకు అదనపు పనులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో కుటుంబానికి అదనంగా 50 పనిదినాల పాటు ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించనుంది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 103 కరువు మండలాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో పూర్తిగా నగర ప్రాంతంలో ఉండే కర్నూలు మినహాయించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మిగిలిన 102 మండలాల్లో అదనపు పనులు కల్పిస్తారు.ఈ మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు కావాలని కోరే ఒక్కో కుటుంబం ఏడాదికి గరిష్టంగా 150 పనిదినాల పాటు పనులు పొందే వీలుంటుంది. దీంతో 2.42 లక్షల కుటుంబాలకు మేలు చేకూరుతుంది. ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రూ.13,660 వరకు అదనపు లబ్ధి కలుగుతుంది. ఈ మేరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సోమవారం కేంద్రానికి లేఖ రాశారు.సాధారణంగా ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి వంద పనిదినాల కల్పనకు అవకాశం ఉంటుంది. అయితే ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో మాత్రం ఈ ఏడాది ఒక్కో కుటుంబానికి గరిష్టంగా 150 పనిదినాల పాటు పనులు కల్పిస్తారు. 102 మండలాల పరిధిలో 5.68 లక్షల కుటుంబాలకు చెందిన దాదాపు 10 లక్షల మంది కూలీలు ఉన్నారు.వీరు ఉపాధి హామీ పథకం కింద పనులు చేసుకుంటుంటారు. 5.68 లక్షల కుటుంబాల్లో దాదాపు లక్ష కుటుంబాలు ఇప్పటికే వంద పనిదినాల గరిష్ట లక్ష్యాన్ని పూర్తి చేసుకుని ఉండడం లేదా గరిష్ట లక్ష్యానికి అతి దగ్గరగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఈ కుటుంబాలతోపాటు దాదాపు మరో లక్షన్నర కుటుంబాలు వచ్చే ఐదు నెలల్లో అదనపు పనులు కోరేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో 102 మండలాల పరిధిలో కనీసం 2,42,282 కూలీల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

# టీడీపీ వరుస లేఖాస్త్రాలు

విజయవాడ, నవంబర్ 10, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను 53 నెలలుగా సొంత కాళ్లపై నిలబడకుండా చేశారంటూ విమర్శించింది. ఇప్పుడు బస్సు యాత్రల పేరుతో నయవంచన చేస్తున్నది నిజం కాదా ? అని నిలదీసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు టీడీపీ హయాంలో జరిగిన లబ్ది, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయంపై లేఖలో ప్రస్తావించారు. రూ.3లక్షలు సబ్సిడీతో ఇచ్చిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేసి, వాహన మిత్ర పేరుతో డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీజిల్, మద్యం రేట్లు పెంచి, పోలీస్, ఆర్టీవో జరిమానాలు, గ్రీన్ ట్యాక్స్ పెంచి ఒక్కో డ్రైవర్ నుంచి ఏడాదికి ఒక లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించింది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, నక్కా ఆనందబాబు, ఎం.ఎ.షరీఫ్, గుమ్మడి సంధ్యారాణి జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు సొంత కాళ్లపై నిలబడేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తే, ప్రస్తుతం వారి కాళ్లు విరిచి కట్టు కట్టి మహానుభావులుగా ప్రచారం చేసుకుంటున్నారని లేఖలో విమర్శలు చేసింది. పేదల్ని నిరుపేదలుగా మార్చేస్తున్నారని, ఆదరణతో చేతి వృత్తుల వారికి పనిముట్లు అందించి ఆదాయం పెంచే పథకాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు. మటన్ మార్టులు, చేపల కొట్లు, 217 జీవోతో చేతి వృత్తుల వారి ఉపాధిని దెబ్బతీస్తున్నారని, పారిశ్రామిక రాయితీలు నిర్వీర్యం చేశారని మండిపడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రూ.1.14 లక్షల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించడం వాస్తవం కాదా ? అని టీడీపీ పొలిట్ బ్యూరో ప్రశ్నించింది. అన్న క్యాంటీన్, నిరుద్యోగ భృతి లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అణగదొక్కడం నిజం కాదంటారా ? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్ని కబ్జా చేసేందుకు కుట్రలు చేస్తుండడం వాస్తవం కాదా ? 1.42 లక్షల బ్యాక్ లాగ్ పోస్టుల్ని భర్తీ చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఉద్యోగాలు దూరం చేయడం కుట్ర కాదా ? అని టీడీపీ నిలదీసింది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% రిజర్వేషన్లు కోత కోసి 16,800 మందికి రాజ్యాంగబద్ద పదవులు దూరం చేశారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లి చీవాట్లు తిన్నది వాస్తవం కాదా అని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించింది. స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ రద్దు చేశారని, చివరికి విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్‌ను అవమానించడం నిజం కాదంటారా అని లేఖలో ప్రస్తావించింది. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచారని, ఇసుక ధరలు పెంచి 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని దెబ్బతీశారని మండిపడింది. ధరలు, పన్నులు మోత మోగిస్తూ ఒక్కో కుటుంబంపై రూ.2.78 లక్షల భారం మోపారని, ధరలు, ఛార్జీల బాదుడుకు అధికంగా కుంగిపోతున్నది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు కాదా ? అంటూ టీడీపీ నేతలు నిలదీశారు. మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి, కల్తీ మద్యంతో జేబులు గుల్ల చేశారని, 40 లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దిశ యాప్‌తో భారీగా శిక్షలు

విశాఖపట్టణం, నవంబర్ 11,ఏపి సర్కార్ విప్లాత్మకంగా తీసుకుని వచ్చిన దిశా యాప్ రాష్ట్ర వ్యాప్తంగా దూసుకుపోతుంది. మహిళల చేతిలో ఆయుధంగా ఆకతాయిల ఆట కట్టిస్తుంది. ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ బాధితులు స్వేచ్ఛగా, నేరుగా ఫిర్యాదు చెయ్యటానికి 24 గంటలు అందుబాటులో ఉన్న దిశా యాప్ నిందితులకు చుక్కలు చూపిస్తుంది. ఆపదలో ఉన్న వారికి అండగా ఉండటం మాత్రమే కాదు నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు వెయ్యటంలోను దిశా యాప్ సమర్థవంతంగా ముందుకు దూసుకుపోతుంది. అన్ని వర్గాలకు చెందిన మహిళలు, చిన్నారు లు, ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల మహిళలు, పిల్లలకు న్యాయం చెయ్యటంలో దిశా యాప్ గణనీయమైన పాత్ర పోషిస్తుంది.ఇప్పటి వరకు దిశా యాప్ ను 1.52 కోట్ల మంది డౌన్లోడ్ చేసుకున్నారు. 28,585 ఘటనల్లో బాధితులు ఇప్పటి వరకు దిశ సహాయం అందుకున్నారు. దిశా కాల్స్ కోసం 51 మంది పని చేస్తూ 24 గంటలు కాల్ సెంటర్ అందుబాటులో ఉంటుంది. 18 దిశా ప్రత్యేక పోలీస్ స్టేషన్స్, 21 మంది పీపీలు, 25 ప్రత్యేక కోర్టులు దిశా కార్యక్రమాన్ని సమర్ధవతంగా అమలు చేస్తున్నాయి. 900 వాహనాలు దిశా కోసం పని చేస్తున్నాయి.కాల్ చేసినా లేదా దిశా యాప్ క్లిక్ చేసిన సిటీల్లో అయితే ఐదు నిమిషాల్లో గ్రామీణ పలెల్లో అయితే 15 నిమిషాల్లో ఘటాన స్థలానికి చేరుకుని బాధితులకు అండగా ఉంటున్నారు. ప్రత్యేక వాహనాలు, క్లూస్ టీమ్, ఫోరెన్సిక్, అవసరమైన మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వటంతో దిశా కేసుల విచారణ సమయం పొక్సో కేసుల్లో 44 రోజులకు , అత్యాచార, లైంగిక వేధింపుల ఘటనల్లో విచారణ 60 రోజుల్లో ఛార్జ్ షీట్ ఫైల్ చేస్తున్నారు.

## ఆర్థిక సమస్యలతో జర్నలిస్టు ఆత్మహత్య

అవనీగడ్డ, కృష్ణాజిల్లా చల్లపల్లి చల్లపల్లి మండలం చల్లపల్లి లో జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర ( సిటీ కేబుల్ చంద్ర) శుక్రవారం రాత్రి చల్లపల్లి ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయం లో చెట్టుకు ఉరి పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తీవ్రమైన ఆర్థిక సమస్యలతో అయన ఆత్మహత్య చేసుకున్నాడు. 'నా బిడ్డకి హాస్టల్ ఫీజు కూడా కట్టలేకపోయాను. అందుకే చివరికి ఇలా..' అంటూ చంద్ర రాసిన సూసైడ్ నోట్ ప్రతి ఒక్కరినీ కలచి వేసింది.

## కార్తీకమాసం సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు.



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 11 విభారె న్యూస్. 14-11-2023 మంగళవారం కార్తీక మాస ప్రారంభం.. కార్తీక మాసం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఏంతో ప్రీతి కరమైన మాసం. సుబ్రహ్మణ్య స్వామి వారికి కార్తీకుడు అని పేరు. ఈ మాసం లో స్వామి వారిని ఆరాధిస్తే.. దీర్ఘకాలముగా ఉన్న ఆరోగ్య సమస్యల నుండి, వివాహ సమస్యల నుండి, సంతాన సమస్యల నుండి, ఇతర అన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుంది.. స్వామి అనుగ్రహనికి పాత్రులావుతారు..మాసపూజ -300/-కావడిసేవ -250/-అభిషేకం -200/-సుబ్రహ్మణ్య హోమం -3,500/-సంప్రదించండి-శ్రీధర్‌శర్మ -7995202082దేవాలయంఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777..

## కార్తీక మాసం సందర్భంగా గౌరి శంకర స్వామికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకము.

కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 11 విభారె న్యూస్.14.11.2023 మంగళవారం నుండి 12.12.2023 మంగళవారం వరకు పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహా గౌరీ శంకర స్వామి వారికి ప్రతిరోజు లఘున్యాస పూర్వక రుద్రాభిషేకము జరుగును.అత్యంత పుణ్యప్రదమైన కార్తీక మాసంలో చేసే శివారాధన విశేష ఫలితములు ఇవ్వగలదు. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు కావున కార్తీకమాస చేసే అభిషేకముల వలన మంచి శుభఫలితములు కలుగును.ఈ కార్తీకమాసంలో చేసే అభిషేక, అర్చనల వలన సమస్తమైన నవగ్రహ దోషాలు, అపమృత్యు దోషాలు, శత్రు, రుణ, రోగ, బాధలు తొలిగిపోయి ఆయురారోగ్య ఐశ్వర్యము సిద్ధించి. శివానుగ్రహం కలుగును. కార్తీక మాసంలో నెలరోజుల అభిషేక సంకల్పము:- 300/- చెల్లించిన భక్తుల గోత్రనామాలతో ప్రతిరోజు శ్రీ గౌరీ శంకర స్వామి వారికి లఘున్యాస పూర్వక రుద్రాభిషేకము జరుపబడును. సంప్రదించవలసిన నెం:- డి.లక్ష్మీనరసింహ శర్మ. 8008774086. దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

## అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో చండీ హోమం.

కర్నూలుజిల్లాప్రతినిధినవంబర్11విభారె న్యూస్.13.11.2023 సోమవారం అమావాస్య సందర్బంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంలకు నవగ్రహ, లక్ష్మి గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును. ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శతృ, రుణ, రోగ, బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది. అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది. హోమం ప్రధానంగా :-4000/-సంకల్పం:-116/-సంప్రదించవలసిననెం:- డి.లక్ష్మీ నరసింహశర్మ:- 8008774086.దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు: 8896123777.

## ఆళ్లగడ్డలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు




ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 11 విభారె న్యూస్ :- స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యా శాఖ మంత్రి భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ అపుస్మ యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో పట్టణంలోని విశ్వశాంతి హై స్కూల్ లో అధ్యాపకులు విజయ్, వెంకటరమణ పల్లవి ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థులు పాల్గొని మూలన అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో ఘనమైన నివాళులర్పించారు.

## స్పందన గ్రీవెన్స్ లో ఉన్నకేసులు పరిష్కారం

### అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 11- శనివారం మున్సిపల్ కార్యాలయం యందు జగనన్నకు చెబుదాం స్పందన లో వచ్చిన7ఫిర్యాదులకురివ్యూమీటింగ్ నిర్వహించి ఫిర్యాదులకు క్వాలిటీ ఎండోర్స్మెంట్ తో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పర్యవేక్షణలో విచారణ చేసి 7 ఫిర్యాదులను క్లోజ్ చేసారు అలాగే పబ్లిక్ ,రెవెన్యూ విభాగము ను ఆకస్మిక తనిఖీ చేసి సమా వే శం నిర్వహిం చారు. ఈ సమా వే శంలోఆర్ ఓలవెంకటకృష్ణ సచివా లయసిబ్బందిపాల్గొన్నారు



# అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జాన్ విల్సన్



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 11 విభారె న్యూస్.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు భారత జాతి ఎన్నటికీ మరువలేదని నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి కార్యక్రమం జరిగినది ముందుగా నాయకులు కార్యకర్తలు ఆజాద్ చిత్రపటమునకు పూలమాలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎఐసిసి, ఏపిసిసి, కర్నూలు డిసిసి అధ్యక్షులు కే బాబురావు ఆదేశాల మేరకు జరిగిన కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగినది ఈ సందర్భంగా జాన్ విల్సన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని 1940 సంవత్సరంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారని, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యాడని, ఖిలాఫత్, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారని స్వాతంత్ర్యా నంతరం భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని అలాగే ఈ సమీక్ష సమావేశంలో నగర కాంగ్రెస్ నాయకులు నందలి పోలింగ్ బూత్, వార్డు కమిటీలను నియమించుకొని పార్టీ కార్యాలయంలో వారి పేర్లు సెల్ నంబర్లను నమోదు చేయించుకోవాలని అలాగే అలాగే మీ పరిధిలోని ఓటర్లను ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు మరియు కొత్తగా నమోదు మొదలైన ఏవైనా ఉంటే చేసుకోవాలని విల్సన్ సూచించారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశాడని అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినంగా జరుపు కుంటున్నామని ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని. మౌలానా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని, ఆయన కీర్తి చిరకాలం నిలవాలని రాధాకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సిహెచ్ బజారన్న మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉండవల్లి వెంకటన్న ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు సత్యరాజు డిసిసి కార్యదర్శి ఏజాస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖాద్రి కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి బి సుబ్రహ్మణ్యం అబ్దుల్ హై దేవకుమార్ మహిళా కాంగ్రెస్ నాయకులు కే వి లక్ష్మి మద్దమ్మ పుష్పలీల రాజేశ్వరి లలితమ్మ హైమావతి అయ్యమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# కేసి కెనాల్ కింద నేటి నుండి నీరు

తెలుగు గంగ ప్రధాన కాలువకు 14 నుండి 22 వరకు నీరు విడుదల


రైతులందరికీ సాగునీరు అందివాలన్నదే ప్రభుత్వ సంకల్పం

ఎమ్మెల్యే గంగుల నానిఫోటో రైట్ అప్. మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని



ఆళ్లగడ్డ, ప్రతినిధి నవంబర్ 11 విభారె న్యూస్ :- నియోజకవర్గంలో కెసి కెనాల్ కింద ఆయకట్టుగానికి ఈరోజు నుండి నీటిని విడుదల చేస్తున్నారని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంత జూటూరు వద్ద 1100 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందని, 16 లకు వద్ద 800 నుండి 850 క్యూసెక్కుల నీరు రావడం జరుగుతుందన్నారు. ఒకరోజు ఓపిక పట్టాలని 27వ ఛానల్ వరకు నీరు అందుతుందన్నారు. ఈనెల 17 వరకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. పైన ఉన్నవాళ్లు వాడుకొని కిందికి వదలాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కట్టిన వాళ్లే కట్టుకోవడం వల్ల కింద ఉన్నవారికి నీరు అందదు అన్నారు. అందరికీ నేను ఇవ్వాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. సకాలంలో వర్షాలు లేకపోవడంతో రిజర్వాయర్లో తగినంత నీళ్ల లేకపోవడంతో సాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక మొట్టమొదటిసారి ఇలా జరిగిందన్నారు. చాలామంది ఇది అవకాశంగా చూసుకొని మాట్లాడుతున్నారని ఐదు సంవత్సరాలు వారు అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు వారు కేసీ కెనాల్ మీదకు రాలేదన్నారు. 2014- 19 కాలంలో వర్షాలు లేవని ఆ రోజున ప్రభుత్వంలో ఉన్న నాయకులు కాలువ మీదికి రావడం జరగలేదన్నారు. ఇవి అడ్డం పెట్టుకొని మైలేజీ కోసం మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. న్యూ మంత్రిగా ఉన్నప్పుడు తెలుగంగ ఎందుకు ఆధునికరించలేకపోయావని ఆయన ప్రశ్నించారు. ఈరోజు మేము అధికారులకు వచ్చాక 25 కోట్లతో తెలుగు గంగ కెనాల్ ను ఆధునికరించామన్నారు. తెలుగు గంగ ప్రధాన కాలువకు ఈనెల 14 నుండి 24 వరకు పూర్తిగా నీరు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రైతులకు మంచి చేసేందుకు మేము ఎప్పుడు ఉచితంగానే ఉంటాం అన్నారు. మార్కెట్ యార్డ్ ద్వారా రైతు పండించిన పంటను కొనుగోలు చేసి కొనుగోలు మొత్తాన్ని నేరుగా రైతులు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందని, అంత పారదర్శకంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఏం జరిగిందో అందరికీ తెలిసున్నారు. అవకాశం దొరికితే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యేగా ఎద్దేవా చేశారు. మీరు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే గంగుల నాని స్పష్టం చేశారు.

# మద్దిలేటి స్వామి వారికి బంగారు గొలుసు సమర్పణ.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతిని :- నవంబర్ 11 ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానం నందు శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు చైర్మన్ సీతారామచంద్రుడు, పాండురంగారెడ్డి కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు వేకువ జాము నుండి అభిషేకాలు గండ దీపాలు పుట్టువెంట్రుకలు, తలనీలాలు భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు . తద్వారా స్వామివారి సేవా టికెట్లు, లడ్డు ప్రసాదము, కేశఖండనము, రూము బాడిగలు మరియు లీజు వసూళ్ల ద్వారా వచ్చిన ఆదాయం241645 వచ్చినట్లు వారు తెలిపారు అలాగే కర్నూలు పట్టణం బుధవారం పేటకు చెందిన రాజశేఖర్ తండ్రి మద్దిలేటి వీరు స్వామి వారికి 20 గ్రాముల బంగారు గొలుసు సమర్పించినట్లు వారు తెలిపారు.

## ఎమ్మిగనూరు లో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు మోడీ గో బ్యాక్ నిరసన

ఎమ్మిగనూరు టౌన్, నవంబర్ 11, తెలంగాణ మాదిగల విశ్వరూప సభకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పర్యటనను నిరసిస్తూ కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు సి. రంగయ్య ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని మాల మహానాడు కార్యాలయం నుండి వైఎ స్సార్ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఎస్సీ వర్గీకరణ ను నిరసిస్తూ, మోడీ గో బ్యాక్ అంటూ పెద్దఎత్తన నినాదాలు చేశారు. అనంతరం సోమప్ప సర్కిల్ నందునిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు సి. రంగయ్య మాట్లాడుతూసాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందాకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప సభకు రావడం అనేది చాలా బాధాకరం అన్నారు.ఈ రోజు ఓటు బ్యాంక్ కొరకు నాటకాలా డుతు తెలంగాణ కు వస్తున్నారని, దీన్ని మాల మహానాడు గా మేమంతా పూర్తిగా వ్యిరేకిస్తున్నామనితెలిపారు. ఎస్సీ వర్గీకరణ దాదాపు ఇరవై సంవత్స రాలుగా సుప్రీం కోర్టు తీర్పును అందరూ ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు గౌరవిస్తుంటే ప్రధాని మాత్రం ఒకే వర్గానికి కొమ్ము కాస్తు,తెలంగాణ మాదిగల విశ్వరూప సభకు రావడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు.ఈ వర్గీకరణ ను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగదని, అలాంటి ప్రయత్నం చేస్తే అన్ని బిజెపి కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.



## సోమవారం జిల్లా పోలీసు స్పందన కార్యక్రమం తాత్కలిక రద్దు... జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 11 - సోమవారం 13-11-2023 న దీపావళి పండుగ సందర్భంగా నంద్యాలజిల్లాపోలీసుకార్యాలయంలో పోలీసు స్పందన కార్యక్రమ ము"ను తాత్కలికంగా రద్దు చేసామని జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు సుదూర ప్రాంతాలనుండివ్యయ,ప్రయాసలతో జిల్లా పోలీసు కార్యాలయం లోని జిల్లాఎస్పీగారి స్పందన కార్యక్రమము కు రావొద్దని తెలిపారు. ప్రజలుఈవిషయాన్ని గమనించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో " పోలీసు స్పందన కార్యక్రమం" యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు .

## ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 11 - నంద్యాల పట్టణంలోని ఆర్ఏ ఆర్ఎస్ నందు శనివారం భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు. మరియు మైనార్టీల సంక్షేమం. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి తన జీవితకాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు . వారు విద్యా రంగములో చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శం తోనే జగనన్న విద్యావ్యవస్థలో మార్పులు చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా.నౌమాన్, డీఆర్ ఓ పుల్లయ్య, డా. జఫ్రుల్లా, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎంఈఓ బ్రహ్మం , సాయిరాం రెడ్డి మరియు విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలను ఆకస్మిక తనిఖీ

దుకాణదారులకు పలు సూచనలు చేస్తున్న ఎస్ఐ వెంకటరెడ్డి, ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధినవంబర్11విభారెన్యూస్ :- బాణసంచా అమ్మేవారు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన బానసంచా అంగళ్లను ఎస్సై వెంకట్ రెడ్డి, ఫైర్ఆఫీసర్ వీరారెడ్డిలు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అంగడి వద్ద ఇసుక, నీళ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.చిన్నారులు బాణసంచా కాల్చి సమయం లో తల్లిదండ్రులు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు.

## అభివృద్ధి పనుల కోసం భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, నవంబర్ 10:- ఆదోని డివిజన్లోని వివిధ అభివృద్ధి పనులకు ల్యాండ్ అలియనేషన్ కోసం భూములను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు.శుక్రవారం ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామంలో పర్యాటక శాఖ అభివృద్ధి పనులకు భూముల కేటాయింపుకు, పెద్దకడబూరు మండలం గవిగట్టు గ్రామ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి కోసం రైల్వే శాఖకు ల్యాండ్ అలియనేషన్ కోసం జాయింట్ కలెక్టర్ ప్రభుత్వ భూములను పరిశీలించారు..

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190